మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 27 | గురువారం | 26 - 06 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## కర్నూలులో ఎలక్ట్రిక్ ఆటోలు



3లో..

## పాకిస్థాన్ రహస్య అణ్వస్త్ర ప్రయోగం?

- పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర అణ్వస్త్ర క్షిపణుల తయారీ
- 5,500 కి.మీ. పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించే సత్తా
- చైనా సహకారంతో పాక్ ఆయుధాల అభివృద్ధి యత్నాలు

**- పాక్‌ను అణ్వస్త్ర ప్రత్యర్థిగా పరిగణిస్తామని యూఎస్ హెచ్చరిక**



మన గళం డెస్క్ : పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నట్లు అమెరికా నిఘా సంస్థలు సంచలన విషయాలు వెల్లడించాయి. ఈ క్షిపణులు 5,500 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఛేదించగలవని సమాచారం. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' అనంతరం, పాకిస్థాన్ చైనా సహాయంతో తమ ఆయుధ సంపత్తిని గణనీయంగా పెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు 2లో..

### భారత అంతరిక్ష చరిత్రలో
## కొత్త మైలురాయి

- శుభాంశు శుక్లా రోదసి యాత్రపై రాష్ట్రపతి



మన గళం, న్యూఢిల్లీ : భారత దేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా బుధవారం రోదసిలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో సృష్టించారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. 2లో..



### 224 మందితో ఢిల్లీకి చేరుకున్న
## మరో విమానం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన 2లో..



### భారత చరిత్రలో ఎమర్జెన్సీ
## చీకటి అధ్యాయం


- కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టింది
- ఎమర్జెన్సీపై ప్రధాని మోదీ

మన గళం, న్యూఢిల్లీ : భారత దేశ చరిత్రలోనే చీకటి అధ్యాయంగా మిగిలిపోయిన ఎమర్జెన్సీ విధించి నేటితో 50 ఏళ్లు పూర్తయ్యాయి.. బీజేపీ దేశవ్యాప్తంగా సంవిధాన్ హత్యా దివస్ అభియాన్‌ను నిర్వహిస్తోంది. మరోవైపు దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులపై దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమన్నారు. ఈరోజును సంవిధాన్ హత్య దివస్‌గా భారత ప్రజలు జరుపుకుంటున్నారని మోదీ చెప్పారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అరెస్ట్ చేసిందని ఆరోపించారు. అత్యవసర పరిస్థితిని ఏ భారతీయుడు మరచిపోలేరని.. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడినవారికి మా సెల్యూట్ అంటూ ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించేందుకు.. రాజ్యాంగంలోని సూత్రాలను బలోపేతం చేస్తామన్నారు మోదీ.. వికసిత్ భారత్ సాధించేందుకు కృషి చేస్తున్నామన్న ప్రధాని.. పేదలు, 2లో..

# పవన్ కు కట్టప్ప వార్నింగ్

- దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేస్తే ఊరుకోం
- మతంతో ఓట్లు దండుకోవాలని చూస్తే కుదరదని వ్యాఖ్య
- మతాన్ని అడ్డం పెట్టుకుని ఓట్లు పొందాలనుకునే ప్రయత్నాలు తమిళ గడ్డపై ఫలించవు





మన గళం డెస్క్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ తమిళ సినీ నటుడు సత్యరాజ్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మతాన్ని అడ్డం పెట్టుకుని ఓట్లు పొందాలనుకునే ప్రయత్నాలు తమిళ గడ్డపై ఫలించవని సత్యరాజ్ తేల్చిచెప్పారు. ఇటీవల పవన్ కల్యాణ్ తమిళనాడులోని మధురైలో జరిగిన "మురుగన్ మానాడు" సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నాస్తికులు, సెక్యులరిస్టులపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. అధికార డీఎంకే పార్టీని విమర్శించడంతో పాటు, హిందువులు, సనాతన ధర్మం అంటూ తన పాత వాదనలను మరోసారి వినిపించారు. "నాస్తికులకు ఏ దేవుడినీ నమ్మాల్సిన అవసరం లేదు, కానీ మన దేశంలో సమస్య ఏమిటంటే నాస్తికులు హిందువులను ఎంచుకుని లక్ష్యంగా చేసుకుంటున్నారు" అంటూ పవన్ వ్యాఖ్యానించారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట చర్చనీయాంశంగా మారాయి. ఆయన మతం పేరిట తమిళనాట చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఇప్పటికే పలువురు మంత్రులు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో నటుడు సత్యరాజ్ కూడా పవన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేస్తే ఊరుకోం" అంటూ పవన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పెరియార్ సిద్ధాంతాలను నమ్మిన తమిళ ప్రజలను మీరు మోసం చేయలేరు. మురుగన్ సభతో మమ్మల్ని మోసం చేశామని అనుకుంటే అది మీ తెలివితక్కువతనమే అవుతుంది. తమిళ ప్రజలు చాలా తెలివైనవారు. తమిళనాట మీ ఆటలు సాగవు" అని సత్యరాజ్ విమర్శించారు. దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తే తమిళ ప్రజలు తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు.



### కూటమి ప్రభుత్వంపై రోజా
## తీవ్ర విమర్శలు

మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు స్పందించడంలేదు
ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే కూటమి గెలిచిందని వ్యాఖ్య

మన గళం, అమరావతి : ఏపీ కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణా అంశంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆమె సూటిగా ప్రశ్నించారు. తమ అధినేత జగన్ సభలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడ్డుకునేందుకే ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. తాజాగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రోజా... కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "పాలనను పక్కనపెట్టి దాడులు, 2లో..

## లోకేష్‌ను మెచ్చుకున్న ప్రధాని



- కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర ప్రస్తావన
- యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగింది



మన గళం, న్యూఢిల్లీ : ఏపీలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్రపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో యోగాంధ్ర ప్రస్తావనకు వచ్చింది. యోగాంధ్ర విజయవంతమైందని కేబినెట్‌లో ప్రధాని ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ యోగాంధ్రను విజయవంతం చేశారని తెలిపారు. యోగాంధ్రను విజయవంతం 2లో..

## క్వాష్ పిటిషన్ వేసిన జగన్

- జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా విషాదం
- జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి



మన గళం, అమరావతి : వైసీపీ అధినేత జగన్ ఇటీవలి పల్నాడు జిల్లా సత్తెనపల్లి పర్యటన సందర్భంగా విషాదకర ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మొత్తం ముగ్గురు వ్యక్తులు ఈ పర్యటన సందర్భంగా చనిపోయారు. జగన్ వాహనం చక్రాల కింద్ర పడి సింగయ్య అనే వ్యక్తి దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనకు సంబంధించి జగన్ తో పాటు, కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదయింది. ఈ కేసులో జగన్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే కారు డ్రైవర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును కూడా సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ తో పాటు కేసులోని ఇతర నిందితులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో జగన్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే కారు డ్రైవర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును కూడా సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ తో పాటు కేసులోని ఇతర నిందితులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు... రేపు విచారణ జరుపుతామని తెలిపింది.

## పాకిస్థాన్ రహస్య
# అణ్వాస్త్ర ప్రయోగం?

వాషింగ్టన్‌లోని నిఘా వర్గాలు రూపొందించిన ఒక నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగానే, అమెరికాలోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాక్ రహస్యంగా తయారు చేస్తోంది. ఈ తరహా ఖండాంతర క్షిపణులను అభివృద్ధి చేయడం లేదా సమకూర్చుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తే, ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తామని అమెరికా అధికారులు స్పష్టం చేసినట్లు సదరు నివేదిక పేర్కొంది. తమ దేశానికి ముప్పు కలిగించే అవకాశం ఉన్న లేదా అణ్వాయుధాలు కలిగిన ఏ దేశాన్నైనా అమెరికా తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని నివేదికలో తెలిపారు. ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా తమ శత్రు దేశాలుగా పరిగణిస్తోంది. కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల అభివృద్ధి పైనే ప్రధానంగా దృష్టి సారించింది. ప్రస్తుతానికి ఆ దేశం వద్ద ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎం) అందుబాటులో లేవు. 2022లో పాకిస్థాన్ భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి షాహీన్-ని, అలాగే 2023లో మధ్యంతరశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ఘౌరీ'ని విజయవంతంగా పరీక్షించింది. ఇదిలా ఉండగా, 'ఆపరేషన్ సింధూర్' కొనసాగుతున్న సమయంలోనే తాము 450 కిలోమీటర్ల పరిధి కలిగిన అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని (భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే క్షిపణి) పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ప్రకటించింది. గత ఏడాది పాకిస్థాన్ చేపట్టిన సుదూర లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై అమెరికా పలు ఆంక్షలు విధించింది. ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్‌తో పాటు మరో మూడు సంస్థలతో అమెరికన్ కంపెనీలు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ ఇటువంటి క్షిపణులను తయారు చేయడం తమ దేశ భద్రతకు కూడా ముప్పేనని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది.

# భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం



అణగారిన వర్గాల కలలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. భారతదేశంలో జూన్ 25, 1975న అత్యవసర పరిస్థితి విధించారు.. అయితే.. భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటైన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి యాభై సంవత్సరాలు గడిచిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిన సమయం అది అంటూ పేర్కొన్నారు. మన రాజ్యాంగం స్వరాన్ని ఎలా అణచివేశారో ఏ భారతీయుడు మర్చిపోలేడు.. పార్లమెంటు స్వరాన్ని అణచివేసి, కోర్టులను నియంత్రించడానికి ప్రయత్నాలు జరిగాయి. 42వ సవరణ వారి చర్యలకు ఒక ప్రధాన ఉదాహరణ. పేదలు, అణగారిన వర్గాలు, దళితులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటంలో దృఢంగా నిలిచిన వారందరికీ మేము వందనం చేస్తున్నామని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రక్షించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై రోజా తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి

అరాచకాలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు" అని రోజా పేర్కొన్నారు. ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓడించలేదని, ఈవీఎంలలో జరిగిన గోల్‌మాల్ ద్వారానే ఆయన ఓటమిపాలయ్యారని ఆమె ఆరోపించారు. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలి. ఈవీఎంలతో గెలిచామన్న అహంకారం వారి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని రోజా వ్యాఖ్యానించారు. మహిళల అక్రమ రవాణా అంశాన్ని ప్రస్తావిస్తూ మహిళల అక్రమ రవాణాపై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు? ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా పవన్ కల్యాణ్. మరి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ లను తొక్కిపెట్టి నార తీయాలి కదా?" అని ఆయనను ఉద్దేశించి ప్రశ్నించారు. వైఎస్ జగన్ నిర్వహించే సభలకు ప్రజలు పెద్దఎత్తున తరలిరాకుండా అడ్డుకోవాలనేది ప్రభుత్వ కుట్రలో భాగమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందని



అభిప్రాయపడ్డారు.

# పవన్ కల్యాణ్‌పై అనుచిత పోస్టులు.. ముగ్గురు అరెస్ట్

## - అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల వెల్లడి

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత పోస్టులు పెట్టిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నంలో యోగా దినోత్సవం సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై సోషల్ మీడియలో అనుచిత పోస్టులు పెట్టిన పలువురిపై జనసేన నాయకులు, వపన్ ఫ్యాన్స్ పిఠాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. వారి ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా పిఠాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో పవన్ కల్యాణ్ పై అనుచితంగా కామెంట్స్ చేసిన వారిని గుర్తించారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో పలువురు వ్యక్తులు డిప్యూటీ సీఎంపై అనుచితంగా కామెంట్స్ చేసినట్లు గుర్తించి చర్యలు ప్రారంభించారు. వారిలో కొందరిని అరెస్టు చేశారు. ఏ2 గా ఉన్న ఉప్పలగుప్తం మండలం యస్ యానాంకు చెందిన కర్రీ వెంకట సాయి వర్మ, ఏ3 గా యలమంచిలి మండలం వందలపాకకు చెందిన పాముల రామాంజనేయులు, ఏ4 గా ఉన్న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సరూర్ నగర్ కు చెందిన షేక్ మహబూబ్ భాషా లను పోలీసులు అరెస్టు చేశారు. 1 తో పాటు పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో అనుచితంగా వ్యాఖ్యలు చేయడం నేరమని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.



## భారత అంతరిక్ష
# చరిత్రలో కొత్త మైలురాయి

మొదటి పేజీ తరువాయి

ప్రయోగం సక్సెస్‌పై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్రపతి అన్నారు. వారి ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. 'మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు కలిసి ప్రపంచం అంతా ఒకే కుటుంబమని నిరూపించారు.' అని రాష్ట్రపతి ప్రశంసించారు. నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రయోగం విజయవంతమైంది. ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో వ్యోమగాములు అక్కడి నుంచి మాట్లాడనున్నారు.

## 224 మందితో ఢిల్లీకి
# చేరుకున్న మరో విమానం

భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.

# సీఎం చంద్రబాబుపై బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ ప్రశంసలు

## - అమరావతి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకుడని బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సారథ్యంలోని ప్రతినిధి బృందం ప్రశంసించింది. రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని మంత్రి నారాయణకు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ఓవెన్ తెలిపారు. ఇటీవల అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన బాగా జరిగిందని డిప్యూటీ హై కమిషనర్ గుర్తు చేశారు. బుధవారం రాజధాని అమరావతిలో మంత్రి నారాయణతో బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌తో కూడిన ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని ఆ బృందానికి మంత్రి పి. నారాయణ సోదాహరణగా వివరించారు. రాజధాని అమరావతి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని ఈ సందర్భంగా వారికి పి. నారాయణ తెలిపారు. అమరావతిలోని స్థానిక ఐకానిక్ భవనాల డిజైన్లు యూకేకు చెందిన నార్మన్ ఫాస్టర్ రూపొందించారని ఆ బృందానికి వివరించారు. ప్రదానంగా రాజధాని నిర్మాణాల్లో డిజైన్, ఇంజనీరింగ్ సేవల్లో ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఆసక్తి ఉందని ఉందని యూకే ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ ఎక్స్‌పోర్ట్ గ్రూప్ చైర్ పర్సన్ పర్వీస్ వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్‌తోపాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరో వైపు తెలుగు రాష్ట్రాల్లో బ్రిటన్ ప్రభుత్వ వ్యవహారాలను డిప్యూటీ హై కమిషనర్ పర్యవేక్షిస్తున్న విషయం విదితమే.



# లోకేష్‌ను మెచ్చుకున్న ప్రధాని

చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లను కేబినెట్ మంత్రుల ముందు మెచ్చుకున్నారు ప్రధాని. యోగాంధ్ర కార్యక్రమం ఊహించని విధంగా జరిగిందన్నారు. ఇప్పటి వరకూ తాను ఎన్నో కార్యక్రమాలను చూశానని... కానీ యోగాంధ్రలాంటి అతి భారీ కార్యక్రమాన్ని చూడలేదన్నారు. యోగాంధ్రను ప్రెస్టేజ్‌గా తీసుకుని చంద్రబాబు, లోకేష్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఏపీలో నెల రోజుల పాటు యోగాంధ్రను నిర్వహించడం అన్నది మర్చిపోలేని విషయమన్నారు. అసలు 30 రోజుల పాటు సమాజంలోని అన్ని వర్గాల వారిని కలిపి యోగాంధ్రను ఎలా చేశారో నివేదిక ఇవ్వాలని ఏపీని కోరినట్లు కేబినెట్ సమావేశంలో మోదీ తెలిపారు. ఏపీ నుంచి యోగాంధ్రపై నివేదిక వచ్చిన తరువాత దాన్ని అన్ని రాష్ట్రాలకు పంపనున్నట్లు చెప్పారు. ఒక మంచి కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలో చంద్రబాబు, లోకేష్‌ను చూసి మిగతా వారంతా నేర్చుకోవాలని సూచించారు. యోగాంధ్ర విజయాన్ని అందరూ స్టడీ చేయాలని కేంద్ర మంత్రులకు తెలియజేశారు. యోగాంధ్రకు రెండు గిన్నీస్ రికార్డులతో పాటు పలు రికార్డులు రావడం కూడా సంతోషంగా ఉందని కేబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పుకొచ్చారు.

# భారత్‌తో చర్చలకు సిద్ధం

మన గళం, న్యూఢిల్లీ : ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్ముకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# జిల్లాలో అర్హత కలిగిన 6 బాలల సంరక్షణ సంస్థల నిర్వహణకు సిఫార్సులు




- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో అర్హత కలిగిన 6 బాలల సంరక్షణ సంస్థలను నిర్వహించేందుకు సిఫార్సు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అనుమతులు జారీ చేశారు.. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాలల సంరక్షణ సంస్థల జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం అర్హత కలిగిన బాలల సంరక్షణ సంస్థల కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేసి సిఫార్సులు చేయడం జరుగుతుందన్నారు..ఆ మేరకు జిల్లాలో ప్రభుత్వం, ఎన్జీఓ ల ద్వారా నడిపిస్తున్న 9 బాలల సంరక్షణ సంస్థలు దరఖాస్తు చేసుకోగా, నిర్దేశించిన ప్రమాణాల మేరకు వాటిలో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు.. ఇందులో 6 సంస్థలు అర్హత కలిగినవిగా సిఫార్సు చేశామని కలెక్టర్ తెలిపారు. జువెనైల్ అబ్జర్వేషన్ హోమ్, శిశు గృహాల నిర్వహణ గురించి కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని అడిగి తెలుసుకున్నారు.. పిల్లలకు ఇబ్బంది కలగకుండా బాలల సంరక్షణ సంస్థలను సక్రమంగా నడపాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, జువెనైల్ శాఖ జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ దివాకర్, ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదా బేగం, డిసిపిఓ శారద, , జువెనైల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ సునీత, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాఠశాలల తనిఖీ

- పాఠశాలల్లో సౌకర్యాల మెరుగునకు చర్యలు తీసుకుంటాం
- అపారిశుధ్యం లేకుండా చూస్తాం
- సదుపాయాల పెంపునకు చర్యలు తీసుకుంటాం
- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు



(మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ) : నగరంలోని పలు మున్సిపల్ పాఠశాలలను కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు తనిఖీ చేశారు. బుధవారం స్థానిక నరసింహారెడ్డి నగర్ లోని మున్సిపల్ ప్రైమరి ఉర్దూ,తెలుగు పాఠశాలలను, సమీపంలోని వాటర్ ట్యాంకు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో సౌకర్యాల లేమిపై ఫిర్యాదులందాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ తనిఖీలు చేసినట్లు ఆయన చెప్పారు. పాఠశాలల పరిసరాల్లో చెట్ల ఆకులు ఊడి, అపారిశుధ్యం నెలకొన్నందున వెంటనే ఆ చెత్తా,చెదారాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, పైకప్పులకు పెచ్చులూడి ఉండడం గుర్తించామన్నారు. వెంటనే మరమ్మత్తులకు ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నగరూరు వాసు,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ఎలక్ట్రిక్ ఆటోలు



నూతన రవాణా యుగానికి నాంది

మన గళం కర్నూలు క్రైం : పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత పెరుగుతున్న ఈ కాలంలో, కర్నూలు నగరంలో ఎలక్ట్రిక్ ఆటోలు (ఈ-ఆటోలు) వేగంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించే ఈ వాహనాలు ఇప్పుడిప్పుడే నగర వాసుల జీవనశైలిలో భాగమవుతున్నాయి. ఈ-ఆటోల ప్రాధాన్యత : ఇంధన ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, చాలా మంది ఆటో డ్రైవర్లు ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపుతున్నారు. పెట్రోల్, డీజిల్ అవసరం లేకుండా బ్యాటరీలపై నడిచే ఈ వాహనాలు, నడుపుతున్న వారికి ఖర్చు తగ్గిస్తూ, ఆదాయం పెరగేలా చేస్తున్నాయి. ప్రజల స్పందన : ప్రజలు కూడా ఈ వాహనాలను ఆదరిస్తున్నారు. ధ్వని కాలుష్యం తక్కువగా ఉండడం, ప్రయాణం సౌకర్యవంతంగా ఉండడం వల్ల పెద్దలూ, పిల్లలూ ఈ వాహనాల్లో ప్రయాణించడానికి ఇష్టపడుతున్నారు. "ఈ ఆటోలో ప్రయాణం చాలా సౌకర్యంగా ఉంటుంది. శబ్దం తక్కువగా ఉండడం వల్ల పిల్లలతో ప్రయాణించేటప్పుడు అసౌకర్యం ఉండదు," అని ఓ మహిళా ప్రయాణికురాలు తెలిపారు. ఆర్థికంగా లాభదాయకం : ఒక ఎలక్ట్రిక్ ఆటోను నడపడం పెట్రోల్ ఆటోతో పోలిస్తే 60%-%70% తక్కువ ఖర్చుతో జరుగుతోంది. బ్యాటరీ ఛార్జింగ్ ద్వారా తిరిగి వినియోగించుకోవచ్చు. వ్యూహాత్మక సమస్యలు కూడా ఉన్నాయి : అయితే సమస్యలు కూడా లేకపోలేదు. నగరంలో ఇంకా పూర్తిస్థాయిలో ఛార్జింగ్ స్టేషన్లు లేవు. కొన్ని ప్రాంతాల్లో ఛార్జింగ్‌కి గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మొత్తం మీద ఎలక్ట్రిక్ ఆటోలు కర్నూలులో ఒక శుభ సంకేతంగా మారాయి. ఇది పర్యావరణ హితమైన, ఆర్థికంగా మేలు చేసే మార్గంగా నిలుస్తోంది. మౌలిక వసతుల పెంపుతో పాటు, ప్రజల మద్దతు కొనసాగితే ఈ వాహనాలు రానున్న రోజుల్లో నగర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చే అవకాశం ఉంది.

# ప్రథమచికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ



మన గళం,కర్నూలు క్రైం : సిపిఆర్, ప్రథమ చికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ , అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందుండే జిల్లా పోలీసు సిబ్బందికి సిపిఆర్ ప్రథమచికిత్స పై అవగాహన కల్పించారు. ఏమి చేయాలి, ఏమి చేయకూడదో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గుండెపోటు వచ్చినప్పుడు, స్పృహ తప్పి కోల్పోయినప్పుడు , హాస్పిటల్ కు తీసుకువెళ్ళే 1 గంట లోపు చేసే సీపీఆర్ విధానంపై జిల్లా పోలీసు లకు శిక్షణ , అవగాహన కల్పించడంతో పాటు పోలీసులచే ప్రాక్టీస్ చేయిస్తున్నామన్నారు.మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సిపిఆర్ పై అవగాహన ఉండడం ముఖ్యమన్నారు. ఎ సమయంలో నైనా ఉపయోగపడవచ్చన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. పోలీసులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) మరియు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయం చేయడంలో మొదటి ప్రతిస్పందనదారులుగా ఉంటారన్నారు. సీపీఆర్ మరియు ప్రథమ చికిత్స నైపుణ్యాలు కలిగి ఉండటం వలన, ప్రమాదాలు జరిగినప్పుడు లేదా గుండెపోటు వచ్చినప్పుడు వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బాగా ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. రూ. 8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ పోలీసులకు ఉచితంగా అందజేశారు. పోలీసుల కుటుంబ సభ్యులకు రూ. 8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ ను రూ. 1000 లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి గారు, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా చండీహోమం

మన గళం,కర్నూలు సిటి : కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి ఆశీర్వాదంతో లోక కళ్యాణార్థం అమావాస్య సందర్భంగా నవగ్రహ, లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం విశేషంగా జరిగాయి. ఇందులో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.



# ట్రాఫిక్ నియంత్రణకు 22 నూతన ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన. జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్



మన గళం,కర్నూలు క్రైం : ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 2 - బుల్లెట్ వాహనాలు, 20 - అపాచి వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలను సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధు నిక టెక్నాలజీ తో రూపొందించా రన్నారు. జిల్లాలోని కర్నూలు ట్రాఫిక్ పియస్ కి , ఎమ్మిగనూరు ట్రాఫిక్ పియస్‌కి , ఆదోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లకు ఈ వాహనాలు కేటాయి స్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. ప్రజల చేతిలో కర్నూలు ట్రాఫిక్ అనే వాట్సాప్ నెంబర్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎక్కడైనా ఓవర్ లోడింగ్, రాంగ్ రూట్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే వారి ఫోటోలను తీసి ఆ వాట్సాప్ నెంబర్ కు పంపిస్తే అటువంటి వారిని ట్రాఫిక్ పియస్ లకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇవ్వడం , జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం డివిఆర్ గ్రూప్స్ అధినేత డి. వెంకటేశ్వర రెడ్డి జిల్లా పోలీసు శాఖకు డిజె డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ కింద అక్రమ బంకులను తొలగించాలి:




మన గళం : బుధవారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏఐటీయూసీ చిన్న వ్యాపారస్తుల సంఘం( తోపుడు బండ్లు ) ఆధ్వర్యంలో ఫ్లవర్ కింద అక్రమ బంకులను తొలగించాలని నిరసన కార్యక్రమం జరిగినది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీడోన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ అబ్బాస్ పాల్గొని వారు మాట్లాడుతూ డోన్ ఫ్లైఓవర్ కింద ఎన్నో సంవత్సరాలుగా తోపుడు బండ్ల ద్వారా జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలు తోపుడుబండ్లపై పండ్ల వ్యాపారము పూల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు తోపుడుబండ్ల వారు ఉదయము దొబ్బుడు బండ్లపై వ్యాపారం చేసి యధా విధంగా సాయంత్రము తోపుడుబండ్లను ఇంటికి తీసుకొని పోవుచున్నారు ఆ క్రమంలో అక్రమార్కులు రాత్రికి రాత్రి అక్రమంగా బంకులను తోపుడు బండ్ల స్థలాలలో ఆక్రమించడం వలన తోపుడు బండ్లు వారు కి వ్యాపారానికి నష్టం కలుగుతుందని అలాగే ట్రాఫిక్ కూడా ఇబ్బంది కలుగుతుందని అక్రమంగా బంకులో వేసిన వారిపై చర్యలు తీసుకొని తోపుడు బండ్ల స్థలాలలో వేసుకున్న అక్రమబంకులు తొలగించాలని లేనిపక్షంలో రాబోయే రోజులలో డోన్ ఏఐటియుసిఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాల మద్దతు కూడగట్టుకుని చిన్న వ్యాపారస్తు సంఘానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అంతేకాకుండా చిన్న వ్యాపారస్తుల సంఘం (తోపుడు బండ్ల సంఘం )వారికి మున్సిపాలిటీ అధికారులు స్థలాలు కేటాయించాలని వారు మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ సిఐ కి ఒక వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తోపుడు బండ్ల సంఘం యూనియన్ నాయకులు రవి రాజు శీను టాయేష్ అశోక్ మౌలాలి యూనియన్ నాయకురాళ్లు పకీరమ్మ దుర్గమ్మ మహేశ్వరమ్మ వెంకటేశ్వరమ్మ తదితర తోపుడుబండ్లు వాళ్ళు పాల్గొనడం జరిగినది.




# సెక్యూరిటీ గార్డ్స్ కు కనీసవేతనాలు ఇవ్వాలి




మనగళం, కర్నూలు :ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు కనీసవేతనాలు ఇవ్వాలని సి ఐ టీ యు జిల్లా కార్యదర్శి అంజిబాబు డిమాండ్ చేశారు. బి రాధాకృష్ణ అధ్యక్షతన ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సమావేశం కార్మిక కర్షక భవన్ నందు జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని పని భద్రత ఉండడం లేదని విమర్శించారు. ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, ప్రభుత్వ సంస్థలలోనూ ప్రవేట్ సంస్థలలోనూ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ను ఉపయోగించుకోవడం పెరిగిపోయిందని, కానీ దానికి తగ్గట్టు వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో నిఫలమవుతున్నారని విమర్శించారు రాబోవు కాలంలో సెక్యూరిటీ గార్డ్ సమస్యల పైన ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణ, మద్దిలేటి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# హైర్ బస్సు డ్రైవర్లకు వేతనాలు పెంచాలి




మనగళం, కర్నూలు :హైర్ బస్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు డిమాండ్స్ తో కూడిన మెమొరండాన్ని హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత రెడ్డికి, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి భాస్కర్ కు అందజేశారు ఈ సందర్భంగా హైర్ బస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎండి అంజిబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం మార్చి నెలలో ముగిసిపోయిందని ఇప్పటివరకు వేతనాలు పెంచలేదని వెంటనే వేతనాలు పెంచాలని వారు కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత మహిళా బస్సు ప్రయాణం మొదలు పెట్టుతున్న సందర్భంలో పని భారం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. ఉచిత మహిళా ప్రయాణం పథకం ని కూడా దృష్టిలో ఉంచుకొని వేతనాలు చెల్లించాలని వారు కోరారు. వేతనాలు పెంచకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ శ్రీనివాసులు, యు శ్రీనివాసులు, మద్దిలేటి, రాము, రామకృష్ణ, మనోహర్, గిడ్డయ్య రాంబాబు, భాష తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలు నిర్మించండి



మనగళం, కర్నూలు : నగరంలోని 27వ వార్డు ఆదిత్య నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని నగరపాలక మేనేజర్ యస్.చిన్నరాముడుకు స్థానికులు విన్నవించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ ఇంటి ఎదురుగా ఖాళీ స్థలాలు ఉన్నాయని, వర్షం కురిసినప్పుడు అక్కడ వర్షపునీరు చేరి దోమలు ప్రబలుతున్నాయని వాపోయారు. అలాగే ఖాళీ స్థలాల్లో పిచ్చిముక్కలు పెరిగి పాములు, తేలు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే తమ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు రాఘవేంద్ర, యాకూబ్ హుస్సేన్, కృష్ణ, మేనేజర్‌ను తదితరులు కోరారు.

# ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదాం

మనగళం, కర్నూలు :ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ ఓల్డ్ సిటీ కమిటీ మూడవ మహాసభ ఆటో యూనియన్ నగర అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవన్లో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఆర్టిఓ భరత్ చౌహన్, ఎం వీ ఐ రవీంద్ర కుమార్ గారు, ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్,ఆటో కార్మికులు క్రమశిక్షణతో మెలగాలని, ఆటో డ్రైవింగ్ చేసేటప్పుడు లైసన్ను సంబంధించిన రికార్డ్స్ ను ఆటో లోనే ఉంచుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను సక్రమంగా పాటించాలని మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, 7 సెంటర్లో సీసీ కెమెరాలు ఆటోమేటిక్గా ఫైన్ లు వేస్తాయని ఆటో కార్మికులు జాగ్రత్తగా పద్ధతి ప్రకారం డ్రైవింగ్ చేయాలని వారు తెలిపారు, కిమ్స్ సీఈవో సునీల్ కుమార్, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ జానకిరామయ్య పాల్గొని మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ వారు ఆటో కార్మిక కుటుంబాలకు సబ్సిడీతో వైద్యం అందిస్తామని ఆటో కార్మికులకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు ఉపయోగించుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబాలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని ఉద్దేశంతోనే ఈ మహాసభ ప్రాంగణంలో ఉచితంగా టెస్టింగ్ లు చేస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కార్యక్రమాల రిపోర్టు ప్రవేశపెట్టగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు అబ్దుల్ దేశాయ్, విజయ రామాంజనేయులు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులు చాలా దుర్భరమైన పరిస్థితిలో జీవనాన్ని కొనసాగిస్తున్నారని కర్నూలు నగరంలో పరిశ్రమలు లేకపోవడం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వలన చాలామంది డిగ్రీలు పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఆటో ల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నారని,వివిధ రకాల పనులలో ఉపాధి పొందుతున్న కార్మికులు, గ్రామాలలో వ్యవసాయ కూలీలు సరైన పని, పనికి తగ్గట్టు కూలి పని భద్రత లేనందున ఆటోల ద్వారా వారు కూడా కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు వారికి సహాయంగా ఉండాల్సింది పోయి వారిపైనే అనేక రూపాల్లో ఫైన్లు వేస్తూ వారి ఆని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని, ఒక పక్కా పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచుతూ పోయి మరోపక్క ఆర్టిఏ చలానా రేట్లు ఇన్సూరెన్స్ ప్రీమియం రేట్లు చాలా రకాల ఫైన్లు వేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు, కర్నూల్ నగరంలో మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు రోడ్లను వెడల్పు చేయకుండా


- సిఐటియు నాయకులు

ఫ్లైఓవర్లు నిర్మించమని ప్రభుత్వానికి చెప్పకుండా ఆటో కార్మికులను ఇబ్బంది పెట్టే రకంగా అడ్డాలను తొలగించడం సైడు నిలబడిన ఆటోలకు ఫైన్లు వేయడం జరుగుతుందని గుర్తు చేశారు, ఇవి చాలా ఉన్నట్లు ఆర్టీవో ఆఫీస్ ప్రైవేటీకరిస్తూ ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేయడం వలన ఆటో కార్మికుల పైన అధిక భారం పడుతుందని దీని ద్వారా ప్రైవేటు వ్యక్తులు లాభపడుతున్నారని గుర్తు చేశారు, ఎన్నికల ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకున్న పరిస్థితి లేదని అది చాలదన్నట్లు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆటో కార్మికుల కడుపు కొట్టడమేనని తెలిపారు, ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఐక్యమై మహాసభలో తీర్మానాలు చేసుకున్నారని వాటి సాధన కోసం కలిసికట్టుగా పోరాటం చేస్తారని ఆకాంక్షించారు, నూతన కమిటీగా నగర అధ్యక్షులుగా డి కుమార్, నగర ప్రధాన కార్యదర్శి మహమూద్, ఆఫీస్ బ్రదర్ జే రవికుమార్ త్యాగరాజు, వెంకటేష్ శీను, వెంకట్, బడే భాష మూర్తుజావలి, వంశీ, మధు, రామకృష్ణ, వెంగళరావు, రామద్దయ్య, జాషువా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ మహాసభలో 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు చర్యలు

- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
- త్వరలో విశ్వేశ్వరయ్య కూడలి కుదింపు



మనగళం, కర్నూలు :నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు యస్.రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్, ఆర్ బి శాఖల అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వద్ద కిసాన్ ఘాట్ – బంగారు పేట వెళ్ళే రహదారిలో, కొత్త బస్టాండ్ సుందరయ్య కూడలి, వై.జంక్షన్ ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు, గాయత్రీ ఎస్టేట్ విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు కూడలి కుదింపునపు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ బి యస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డిఈఈ సాయిరాం, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాను వితరణ చేసిన డివిఆర్ సిటీ డిజిటల్ అధినేత డి వెంకటేశ్వర్ రెడ్డి



మనగళం, కర్నూలు నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ డివిఆర్ సిటీ డిజిటల్ అధినేత డి. వెంకటేశ్వర్ రెడ్డి ట్రాఫిక్ నియంత్రణకు తన వంతు సహాయంగా డీజే డ్రోన్ కెమెరాను అందజేశారు .ఈ కార్యక్రమంలో డివిఆర్ సిటీ డిజిటల్ జనరల్ మేనేజర్ ఎస్ కే మహేష్, మాజీ కార్పొరేటర్ సురేంద్ర తోపాటు డిఎస్పి బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , డివిఆర్ సిటీ డిజిటల్ అధినేత డి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎస్ కే మహేష్ లకు మెమొంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డివిఆర్ సిటీ డిజిటల్ అధినేత డి. వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎస్కే మహేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ ను నియత్రించేందుకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు .ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని వారు సూచించారు.


# ఉపాధితోనే సమస్యల పరిష్కారం.



మనగళం, కర్నూలు :పొదుపు సంఘాలలో మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే తీసుకున్న రుణాలు శిక్షణ పొంది, ఉపాధి అవకాశాలు, సద్వినియోగం చేసుకొని తిరిగి రుణాలు చెల్లిస్తూ ఉన్నప్పుడే పొదుపు సంఘాల్లో ఉన్న మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఎంఎం. భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ఐద్వా, పట్టణ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో బుధవార పేటలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న మెరీడియన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్. అలివేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి .నిర్మల మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులో నిర్వహిస్తున్నామని తెలిపారు. పొదుపు సంఘాలకు ఎలాంటి స్యూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నారు. అందుకు సంఘం సభ్యులు కూడా క్రమం తప్పకుండా కడుతున్నారన్నారు. కార్పొరేట్లు భారీ మొత్తంలో రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన వారిని గురించి అడిగే వారు లేరని ఏదో గ్రూపులో ఎవరో ఒకరు వారి పరిస్థితులను బట్టి రుణం కట్టకపోతే అవినీతి జరిగిపోయిందని గగ్గోలు పెడతారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తప్పకుండా తీసుకోవాలన్నారు. డ్వాక్రా కమిటీ ఏర్పడి సమస్యలు పరిష్కరించుకొనవాలని సూచించారు. పొదుపు సంఘాల మహిళలకు ఉపాధి కల్పించాలని కోరుకుంటున్నారు. అందుకు ప్రభుత్వ సహకారం ఎంతో అవసరం అన్నారు. జిల్లా కార్యదర్శి ఎన్ అలివేలు మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ఓబీలు, ఆర్పీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలు చర్చించి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళసంఘం అధ్యక్షురాలు కె. అరుణ మాట్లాడుతూ ప్రభుత్వాలు చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉందన్నారు. ప్రతినెల సమావేశంలో నిర్వహించి ఫోటోలు దిగుతున్న, శ్రీనిధి డబ్బులు రావడం లేదని , 0 వడ్డీ రావడంలేదని రుణాలు ఇచ్చిన సందర్భాల్లో పొదుపు గ్రూపు మహిళలకు సంపూర్ణంగా వివరించడం లేదని చెప్పారు. పొదుపు సంఘాల గ్రూపులకు సంబంధించి పుస్తకాలు రెండు సంవత్సరాలు లేదా మూడు సంవత్సరాలకు సరిపోయే విధంగా ఉండాలని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధితో తయారుచేసిన వస్తువులను అమ్ముకునేందుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఉపాధి అవకాశాలు పెంపొందించాలని అందుకు కావాల్సిన శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆర్పీల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మాట్లాడుతూ ఆర్పీలకు వేతనాలు సక్రమంగా అందడం లేదని చెప్పారు. కొందరు అవినీతి చేస్తే అందరికీ అంటగట్టడం సరికాదన్నారు. ఒక్కొక్క సంఘంలోని సభ్యురాలు 150 రూపాయలు చొప్పున ఐక్య సంఘాల ద్వారా 60 లక్షలు పెట్టుబడి పెట్టి మహిళా మార్ట్ ఏర్పాటు చేశారు. సక్రమంగా నిర్వహణ చేయకపోవడంతో మూత పడింది. మెప్మా అధికారులు ఇందులో ప్రధాన పాత్ర ఉందన్నారు. ఆర్పీల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రకరకాల కారణాల చేత ఇచ్చే పదివేల లో మూడు నుండి ఐదు వేల రూపాయల కోత పెడుతున్నారని తెలిపారు. రకరకాల యాపిల్ పెట్టి పని భారం పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ పి లకు కూడా సంసారాలు ఉన్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఉదయం 6 గంటలకు రావాలని ఆదేశించడం సరైనది కాదన్నారు. తోటి మహిళా అధికారి మహిళలను అవమానపరుస్తూ మాట్లాడడం సరికాదన్నారు మాట తీరు మార్చుకోవాలని సూచించారు. ఏ ప్రభుత్వ కార్యక్రమాలు సక్సెస్ కావాలన్నా పొదుపు సంఘాల మహిళలే గుర్తొస్తారన్నారు ఆర్పీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాజకీయ వేధింపులు ఉండరాదని చెప్పారు .మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆర్ పి లసంఘం నగర కార్యదర్శి షబానా మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా సక్సెస్ కావాలంటే పొదుపు సభ్యులేఅవసరం అన్నారు. పి డి ,సి ఓ లు టార్గెట్ లు పెట్టి ఆర్పి లను వేధిస్తున్నారని చెప్పారు. సర్వేలతో ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. ఐక్యంగా సమస్యలపై గళం విప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్పీల సంఘం నగర అధ్యక్షురాలు రుద్రమ్మ మాట్లాడుతూ 20 లక్షల రుణాలు ఇస్తున్నాం కావున తప్పకుండా ఇన్సూరెన్స్ చేయాలని చెబుతున్నారు. శ్రీనిధికి సంబంధించిన రుణాలు తీసుకోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. శ్రీనిధి డబ్బులు వాపసు ఇప్పించాలని కోరారు. అభయహస్తం గురించి చెప్పడం లేదని సున్నా వడ్డీ ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల్లో వేసేవారని 2018 నుండి శ్రీనిధి రావడం లేదని అన్నారు. పుణ్యవతి టిఎల్ఎఫ్ జిల్లాలో నంబర్వన్ గా అవార్డు తీసుకుందని, శ్రీనిధి డబ్బులు తప్పకుండా ఇవ్వాలని కోరారు. ముజఫర్ నగర్ కు చెందిన లక్ష్మీబాయి మాట్లాడుతూ తప్పు చేస్తే భయపడాలి జీతాలు సక్రమంగా ఇచ్చి పనులు చేయించుకోలే తప్ప ఒత్తిడి చేయరాదని చెప్పారు. టాప్ లు ఇచ్చి రీఛార్జ్ చేయాలని ,నెల నెల జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయాలని, మహిళా మార్ట్, శ్రీనిధి డబ్బులు ఇప్పించాలని కోరారు. సీఎంఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాల వారికి ఇలాంటి అవగాహన సదస్సులు చాలా అవసరమన్నారు. వీటిలో సమస్యలు కొన్ని అయినా తీరుతాయని చెప్పారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నారని చెప్పారు. బ్యూటీషియన్, కార్పెంటర్ లాంటివే కాకుండా జిల్లా ఉపాధి కల్పన కేంద్రం ద్వారా 10 నుండి 20,000 వేల జీతం వచ్చే విధంగా జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తుందని అందులో ఎంపికై కుటుంబ ఆదాయాలు పెంచుకోవాలని సూచించారు. రాపిడో ఎలక్ట్రిక్ బైక్లను కూడా రుణాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవడానికి సబ్సిడీ ద్వారా రుణాలు ఇస్తున్నారని తెలియజేశారు. ట్యాబ్లు వచ్చాయని త్వరలో ఆర్పి లకు ఇస్తామని, శ్రీనిధి షేర్ అమౌంట్ కట్టిన వారికి జూలై నుండి శ్రీనిధి లోన్లు మొదలవుతాయని గ్రూపుల్లో ఒకరు ఉపాధి కల్పించే విధంగా కొత్త యూనిట్లు పెట్టు కొని ప్రతి ఒక్కరూ జీవనోపాదులు పొందాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో మహిళా సంఘం సహాయ కార్యదర్శి పిఎస్ సుజాత, ఓల్డ్ సిటీ కార్యదర్శి పద్మ మదర్ తెరిసా నాయకురాలు పుష్ప, శివ లీల, టీ ఎల్ ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ సభ్యులు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.06.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీం`భద్ర స్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించ బడుతున్నాయి. బయలు వీర భద్ర స్వామి వారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైల క్షేత్ర పాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలు వీర భద్ర స్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శు భఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (24.06.2025) శ్రీ వై. జయకృష్ణ భాగవతార్, మైదుకూరు, కడప జిల్లా వారిచే శివభక్త నందనార్ పై హరికథాగానం ఏర్పాటు చేయబడినది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని వై. సుధాకర్, హార్మోనియం సహకారాన్ని నాగరాజు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ?? నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ సస్పెండ్ చేయాలి



మనగళం, గోనెగండ్ల మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ విధులు నుంచి తొలగించాలి అని ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ లు రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రిది లు స్థానిక ఎమ్ ఈ ఓ -1 రామాంజనేయులు గారికి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి అడ్మిషన్స్ కోరుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించగా అందులో అధిక మార్కులు తో విద్యార్థులు పాస్ అవ్వగా వారికీ సీట్లు కేటాయించకుండా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులుకీ సీట్ను ఇవ్వడం జరిగింది అని, దీన్నీ బట్టి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లితండ్రులు నుంచి ముడుపులు తీసుకునట్లు అర్థమవుతుంది. అలాగే మిగతా తరగతులు విద్యార్థుల అడ్మిషన్స్ ను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులుకు సీట్లు ఇస్తుంది.అలాగే ఆ స్కూల్ లో గత వారం క్రితం ఫుడ్ పాయిజన్ అయి 6 మంది విద్యార్థులు కీ అస్వస్థత గురయ్యారని, డాక్టర్స్ గారిని సంప్రదించి వారిని వివరాలు అడగాగా చెడిపోయినా కోడి గుడ్లు తినడం తో విద్యార్థుల అస్వస్థత గురయ్యారు అని తెలిపారు. ఈ విషయం పై ఉన్నత అధికారులు దృష్టి సారించి విచారణ జరిపించి విద్యార్థులు కీ న్యాయం చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ ఈ ఓ గారు సానుకూలంగా స్పందించి డి ఈ ఓ గారికి తెలుపుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నవాజ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

తీరప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం. భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. భారత దేశంలో క్రీ. పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించ బడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధాన మంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్ధ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లో ఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్– రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టర్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకా దళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఎస్ కల్వరి. జలయుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు, భారత నావికా దళానికి ఎంతగానో ఉ పకరిస్తుందని భావిస్తున్న ఎలక్ట్రానిక్ టోర్పెడో 'వారుణాస్త్ర' స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన జలాంతర్గామి విధ్వంసక టార్పెడో. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి – 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న, కరంజ్ మార్చి 2021న, వేలా నవంబర్ 2021న, వాగిర్– నవంబర్ 2020లో ప్రారంభించ బడింది. 2023 జనవరి 23న వగీర్ జల ప్రవేశం చేయడంతో, భారత నౌకాదళంలో చేరి, భారతదేశం జలాంతర్గామి నిర్మాణ దేశంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. వగీర్ అంటే ఇసుక సొరచేప. ఐఎన్ఎస్ వగీర్లో ప్రపంచంలోని అత్యుత్తమ సెన్సార్లు ఉన్నాయి.

## ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు



మన గళం డోన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు గారి ఆదేశాల ప్రకారం, జిల్లా ఇన్చార్జ్ పోతుగంటి రమేష్ నాయుడు గారి సూచన మేరకు ఈరోజు ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి పట్టణఅధ్యక్షులు బద్రి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొగ్గరపు నటరాజు మాట్లాడుతూ ఈరోజు ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయినది జూన్ 25 1975 నుంచి మార్చి 21 1977 వరకు మన దేశం మరోసారి స్వాతంత్రం కోల్పోయిందని నకిలీ గాంధీ చేతిలో నియంతృత్వం నడుమ బిక్కుబిక్కుమంటు గడిపింది ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ చేసిన ఈ హత్య యత్నానికి 50 సంవత్సరాలు నిండాయి కాంగ్రెస్ అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారిందా లేదనే సమాధానమే వస్తుందని ప్రజాస్వామ్యం అంటే చిన్న చూపు ఉన్న ఇందిరాగాంధీ ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ స్వయంగా రాయబలేరి నియోజకవర్గంలో రాజ్ నారాయణ చేతిలో ఓడిపోయిందని ఆ పార్టీ తన ప్రజాస్వామ్య వ్యతిరేక ఎమర్జెన్సీ మైండ్ సెట్ తోనే నడుస్తుందని ఈరోజు వరకు ఆయన తెలియజేశారు ఎమర్జెన్సీ సమయంలో మొత్తం లక్షా 40 వేలు జాతీయ వాదుల్ని ప్రజల్ని నిర్బంధించినారు అని వారు తెలియజేశారు ఎమర్జెన్సీ తర్వాత అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి జనతా పార్టీగా ఆవర్భించి కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం ఆ ఎన్నికల్లో జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు ఓ కిరణ్ పట్టణ ఉపాధ్యక్షులు తిరువీధి సురేష్ జి విజయ్ కుమార్ డోన్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నగిరి శివ పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఓ బి సి మోక్ష నాయకులు హెచ్ కె నాయుడు గారు రిటైర్డ్ ఆర్మీ మహేష్ బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్ఓ



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లా, జూన్ 25: జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐపిఆర్ఓ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన డిఐపిఆర్ఓకు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తూ సమాచార శాఖ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## శ్రీనివాస్ నగర్ లో కాలువలు ఏర్పాటు చేయాలి :-సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ డిమాండ్.


మన గళం : పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు శ్రీనివాస్ నగర్ లో కాలువలు లేక కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు ఎస్. ఏ.చిన్న రహిమాన్,ఐద్వా పట్టణ నాయకురాలు షేమిమ్ బేగం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ–ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన ప్రజలతో కలిసి మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు అయినా ఇప్పటికీ సిసి రోడ్లు,కాలువలు లేని వార్డులు అనేకంగా ఉండడం చాలా సిగ్గు చేటు కలిగిస్తుందని వారు అన్నారు.మున్సిపల్ పాలకపక్షం,మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజల నుండి అనేక రూపాలలో ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న వాటిపై ఉన్న శ్రద్ధ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న కనీస సౌకర్యాలు కల్పించాలన్న దానిపై లేకపోవడం చాలా దుర్మార్గమై వారన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో అరకొరగా రోడ్లు వేసి కాలువలు మార్చారాని కాలువలు లేకపోవడంతో పారిశుధ్యం,వర్షపు నీరు ఇంటిదగ్గర ఎక్కడికక్కడ ఉండడం వలన కాలనీలోని ప్రజలు,పిల్లలు అనేక అంటు రోగాల బారిన,విష జ్వరాల బారిన పడుతూ హాస్పిటల్లో పాలు అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వార్డులో మున్సిపల్ అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు.ఇప్పటికైనా



మున్సిపల్ అధికారులు స్పందించి శ్రీనివాస్ నగర్ లో కాలువలు ఏర్పాటు చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు.లేనియెడల కాలనీలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఐద్వా శాఖ నాయకురాలు షబానా,సుశీల,జయమ్మ, నాగమణి,లక్ష్మీదేవి,మాధవి, సూర్య పద్మ,ఈ.లక్ష్మి పాల్గొన్నారు.

## జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచాలి

- పాత బకాయిలు వసూళ్లకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల :జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కమర్షియల్ ట్యాక్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జిఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక వనరులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని.. ఇందులో భాగంగా జిల్లాలో ఆదాయం పెంచడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 12,033 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారన్నారు. జిల్లాలో ఏదైనా నూతన సంస్థ ఏర్పాటు చేస్తుంటే అందుకు తగిన సమాచారాన్ని అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని అందులో ఉన్న సిబ్బందికి ప్రొఫెషనల్ టాక్స్ లోకి వచ్చారా లేదా అనేది చూడాలన్నారు. ముఖ్యంగా వస్తువుల(గూడ్స్) కు సంబంధించి రూ.40 లక్షలు, కాంట్రాక్ట్ సర్వీసులకు సంబంధించి 20 లక్షల రూపాయలు దాటిన వారి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలో పాత బకాయిలకు సంబంధించి పెండింగ్ ఉన్న వసూళ్లకు వెళ్లేటప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం మైనింగ్ లీజులు ఉన్నాయని వారి నుండి అందుకు తగిన జీఎస్టీ పన్ను వసూలు చేసేలా చూడాలన్నారు. ఒక కాంట్రాక్ట్ కు సంబంధించి రూ.2.5లక్షలు దాటితే 1 శాతం సిజిఎస్టీ, 1 శాతం ఎస్జీఎస్టీ వసూలు చేయాలన్నారు. అదే విధంగా ప్రతి నెల 10వ తేదిలోపు జిఎస్టీ 7ఆర్ ను ఫైల్ చేయాలని లేని యెడల ప్రతి రోజు వంద రూపాయలు చొప్పున సంబంధిత డిడిఓ నుండి వసూలు చేయడం జరుగుతోందన్నారు. అంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ ఎం.సుధాకర్ రావు, డిప్యూటీ కమీషనర్ పి.సురేష్ లు వాణిజ్య పన్నుల శాఖ విధి, విధానాలు, జిఎస్టీ నిర్వహణ, జిఎస్టీ ట్యాక్సేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల వాణిజ్య పన్నుల శాఖ 1 మరియు 2 సహాయ కమీషనర్లు లక్ష్మీనాయక్, సుజిత, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్లు, ఎల్డిఎం, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (25.06.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం: లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.06.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి..

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.06.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది. లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.06.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# క్షయ వ్యాధి లేని భారతదేశం కు కృషి చేయండి

**– అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్**

మనగళం, కర్నూలు : క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశము కొరకు కృషి చేయవలసిందిగా అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను కోరారు. బుధవారం సాయంకాలం శ్రీమతి ఆరాధన పట్నాయక్ అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ వారి ద్వారా ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి గాను ప్రచార వ్యూహం జూన్ రెండో తారీకు నుండి మొదలైనదని దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలని ,అందులో భాగంగా మొదటి దశలోనే టిబి ఉండొచ్చు అన్న అనుమానం వచ్చినవారికి వెంటనే సరైన మందులు అందజేయాలని, అలాగే పోర్టబుల్ ఎక్రే మిషన్ మరియు న్యూక్లి ఆపిడ్ అప్లికేషన్ టెస్ట్ ద్వారా పరీక్షలు నిర్వహించి టిబి ని గుర్తించిన వెంటనే వారికి ఆరు నెలల పాటు మందులు మరియు మంచి పోషకాహారం నిక్షయ పోషణ యోజన ద్వారా అందజేయాలని కోరారు. టిబి వ్యాధి ముందస్తు గుర్తింపుకొరకు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను మరియు 23 ప్రభుత్వ విభాగాలను చైతన్యపరిచి మైనింగ్ ప్రాంతాలు, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టి వ్యాధి ఉన్న వ్యక్తులను గుర్తించాలని వారి వల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా వారికి పరిశుభ్రత పై అవగాహన కల్పించి వారు ఎల్లప్పుడూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచి పోషక ఆహారం నిశ్చయ పోషణ యోజన ద్వారా అందించే చర్యలు మరియు మందులు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. టిబి తో పాటు మధుమేహం,లివర్ ,కిడ్నీ వ్యాధి, హెచ్ఐవి మరియు ఏ ఇతర వ్యాధితో బాధపడుతున్న వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందజేయాలని తెలియజేశారు. జిల్లా స్థాయి కాల్ సెంటర్ ద్వారా చికిత్స పూర్తయిన తర్వాత 2 సంవత్సరాల పాటు టిబి చరిత్ర ఉన్న వారందరినీ ఫాలో అప్ చేయాలని కోరారు. టిబి వ్యాధి మరణాలను తగ్గించడానికి పోషకాహారము మరియు మందులు అందించి వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలో ఉన్న దాదాపు 2500 మంది టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ మరియు సరియైన మందులు అందజేసే చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ శాంతికళ ను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్ మరియు ప్రజా ప్రతినిధులతో సన్మాన కార్యక్రమాలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు చేశారు.

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..!

మనగళం ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.




# నష్టపోయిన వారికి 67 లక్షల రూపాయల చెక్కుల పరిహారం అందజేసిన కర్నూలు ఆర్డీఓ.

మన గళం కర్నూలు : ఓర్వకల్లు శకునాల గ్రామంలో సోలార్ కు భూములు ఇచ్చిన వారికి కర్నూలు జిల్లా కలెక్టరు భూ నష్ట పరిహారము కింద సుమారు సుమారు 67 లక్షల రూపాయలు విడుదలచేసి భూ నష్ట పరిహారమును భూములు కోల్పోయిన వారికి అందజేయవలని ఉత్తర్వులు జారి చేయడంతో . అల్ట్రా మెగా సోలార్ ప్రాజెక్ట్ కొరకు సేకరించిన భుములకి సంభందించిన భూ నష్ట పరిహారమును బుధవారం కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలము శకునాల గ్రామస్తులకు యన్.జి.శ్రీనివాసులు మరియు ఇతర ముగ్గురికి భూ నష్ట పరిహారము కర్నూలు రెవెన్యూ డివిజినల్ కే.సందీప్ కుమార్ చెక్కులను అందజేశారు..





## మన దిగుమతి సుంకాలు తక్కువే

మనగళం న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన దేశాన్ని పదే పదే సుంకాల రారాజుగా అభివర్ణించడాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా తప్పు పట్టారు. మన దిగుమతి సుంకాలు ఆసియాన్ దేశాలతో సమానం గా సగటున 10.66 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. అమలుకు వచ్చే సరికి ఈ రేట్లు ఇంకా తక్కువగా ఉన్నట్టు తెలిపారు. ఇండియా ఎగ్జిమ్ బ్యాంకు నిర్వహించిన ఒక సదస్సులో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ) కోసం అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) కూటమితో జరుగుతున్న చర్చలు త్వరలోనే ఒక కొలిక్కి వస్తాయని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఇందుకోసం ఈ దేశాలతో జరుగుతున్న చర్చలు సజావుగానే జరుగుతున్నాయన్నారు.



# ఇండిగో మాన్‌సూన్ ఆఫర్..

మనగళం రూ.1,499కే విమాన టికెట్ ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో విమాన ప్రయాణికులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ‘మాన్‌సూన్ సేల్’ పేరుతో దేశీయ, అంతర్జాతీయ రూట్లలో విమాన టికెట్లను తగ్గింపు ధరకే విక్రయిస్తున్నది. ఈ నెల 29 వరకు బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూలై 1 నుంచి సెప్టెంబర్ 21లోపు ఎప్పుడైనా ప్రయాణించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఆఫర్ కింద ఒకవైపు దేశీయ ప్రారంభ విమాన టికెట్ ధర రూ.1,499గాను, నెలకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల డాటా వాడకం 62 జీబీని తాకవచ్చని అంచనా వేసింది. ఇక 2030 నాటికి దేశంలో 4జీ కస్టమర్లు ప్రస్తుతంతో పోల్చితే సుమారు 60 శాతం పడిపోయి 23 కోట్లకు పరిమితం కావచ్చంటూ ఈ అప్‌డేటెడ్ రిపోర్టులో స్వీడిష్ టెలికం కంపెనీ చెప్పింది. అంతర్జాతీయ రూట్‌లో రూ.4,399గా నిర్ణయించింది. అలాగే బిజినెస్ క్లాస్ టికెట్ రూ. 9,999 ప్రారంభ ధరతో అందిస్తున్నది సంస్థ. దీంతోపాటు ప్రీ-పెయిడ్ బ్యాగేజీ చార్జీలపై కూడా 50 శాతం రాయితీ ఇస్తున్నది.



మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# టీ తాగడం వల్ల నల్లగా మారుతారా?



మనగళం టీని ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. టీ అంటే అందరికీ ఇష్టమే. ఆఫీసులో ఉన్నా ఇంట్లో ఉన్నా టీ మాత్రం ఉదయం సాయంత్రం ఓ సిప్ పడాల్సిందే అంటారు చాలా మంది.మరి టీ తాగడం వల్ల కొందరు రంగు మారుతారు అనుకుంటారు. నిజంగానే టీ తాగితే కలర్ మారుతారా? నల్లగా అవుతారా అనే వివరాలు తెలుసుకుందాం. కొందరు దీనిని నిజం అని అంగీకరిస్తే.. మరికొందరు దీనిని పుకారు అంటారు. మీరు కూడా ఈ విషయంలో అయోమయంలో ఉన్నట్లయితే, ఈ రోజు ఆరోగ్య నిపుణులు ఏమని చెప్పారో ఓ సారి లుక్ వేయండి. టీ తాగడానికి ప్రజల ఛాయతో ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు నిపుణులు. టీ తాగడం వల్ల నల్లగా మారుతారు అనడం కేవలం అపోహ మాత్రమేనట. ఈ విషయంలో సందేహం అవసరం లేదు అంటున్నారు. వ్యక్తుల చర్మ రంగు వారి జన్యుపరమైన కారకాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీరు ఎంత టీ తాగినా అది మీ ఛాయపై ప్రభావం చూపదు అని తేల్చి చెప్పారు. చాలా వేడిగా ఉన్న టీ తాగడం వల్ల కొన్నిసార్లు పెదవులపై పిగ్మెంటేషన్ ఏర్పడవచ్చు, కానీ టీ పెదవుల రంగును మార్చదు.టీని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్ల లోపం ఏర్పడుతుందని.. అందుకే పరిమితిగా మాత్రమే టీ తాగాలి అని సలహా ఇస్తున్నారు. కొందరు స్కిన్ కలర్ ఫెయిర్ గా ఉండేలా ట్రీట్ మెంట్ తీసుకుంటారు, అయినా కూడా స్కిన్ కలర్ శాశ్వతంగా మార్చుకోలేకపోతారు. కొంత సమయం తరువాత, చర్మం దాని సహజ రూపానికి తిరిగి వస్తుంటుంది. వేసవిలో చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే, ప్రజలు తగిన మోతాదులో నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలి. ఈ సీజన్‌లో పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల చర్మం మెరుగుపడుతుంది. ప్రజలు తమ రోజును టీతో ప్రారంభిస్తారు. టీ లేకుండా రోజు అసంపూర్ణంగా అనిపిస్తుంది. అన్ని కాలాల్లో టీ తాగడానికి అందరూ ఇష్టపడతారు.కొందరికి మసాలా టీ అంటే ఇష్టం ఉంటుంది. ఈ టీ తాగడం వల్ల శరీరం, మనస్సు రెండూ చురుకుగా ఉంటాయట.కానీ టీ విషయంలో కాస్త జాగ్రత్త. లిమిట్ గా తీసుకోండి.

# అధికంగా కొవ్వు ఉందా? అయితే వీటికి దూరంగా ఉండండి..



మనగళం ఈ మధ్య చాలా మందిలో కొవ్వు సమస్య విపరీతంగా పెరుగుతుంది. దాన్ని నివారించడానికి చాలా కష్టాలు పడుతున్నారు. జిమ్, వాకింగ్, వ్యాయామం, డైట్ లు అంటూ అష్టకష్టాలు పడుతున్నారు.కానీ కొందరు సీరియస్ గా చేస్తే మరికొందరు గ్యాప్ లు తీసుకుంటూ చేస్తుంటారు. దీని వల్ల ఫలితం శూన్యంగా ఉంటుంది. ఇక మీరు కూడా కొవ్వుతో బాధ పడుతున్నారా? మరి మీ శరీరంలో ఉన్న కొవ్వు ఇట్టే కరగాలి అంటే ఏం చేయాలో ఓ సారి చూడండి.కొన్ని ఆహారాలను పరిగడుపున అసలు తినకూడదు. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక శరీరంలో పేరుకున్న కొవ్వు వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. ఎక్కువ ఆహారం తీసుకొని తక్కువ పని చేస్తే కచ్చితంగా కొవ్వు పెరుగుతుంటుంది. ఈ అధిక కొవ్వు కారణంగా రక్తనాళాలు బ్లాక్ అయ్యి గుండె పోటు వచ్చే సమస్య కూడా ఉంటుంది. అంతేకాదు ఈ కొవ్వు వల్ల జీర్ణక్రియకు సంబంధించిన చాలా సమస్యలు వస్తుంటాయి. మనం తినే ఆహారంలో ఎప్పుడు కూడా ఒకే రకమైన నూనెను వాడకూడదు. రెండు రకాల నూనెలను కలిపి ఉపయోగిస్తే అధిక కొవ్వుకు చెక్ పెట్టవచ్చు. ఆయిల్ ఫుడ్ ల కంటే పండ్లు, కూరగాయలు వంటివి తీసుకోవాలి. వీటి వల్ల ఆరోగ్యానికి శక్తితో పాటు కొవ్వు కూడా అదుపులో ఉంటుంది. బయట ఫుడ్ వీలైనంత తగ్గిస్తే కొవ్వుకు దూరంగా ఉండవచ్చు. రోజు మూడు పచ్చి వెల్లుల్లి రేకులు, ఉల్లిపాయలు తినడం మంచిది. ఆరోగ్యం కోసమని జీడిపప్పులు, వేరుశనగలను మాత్రం ఎక్కువగా తినవద్దు. కొవ్వు ఉండకూడదు అంటే జంక్ ఫుడ్స్ కు వీలైనంత దూరంగా ఉండాలి అని గుర్తు పెట్టుకోండి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను మాత్రమే తీసుకోండి. ఇతర పదార్థాల జోలికి వెళ్లకండి.

# ఈ భాగాలకు నూనె రాయడం వల్ల రోగాలేవీ రావట..!



మనగళం నూనెను చాలా మంది ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కొందరు నార్మల్ గా ఉపయోగిస్తే కొందరు రోజు కచ్చితంగా ఉపయోగిస్తుంటారు. మరి మీలో ఎంత మంది రోజు నూనెను ఉపయోగిస్తారు?ఏ అవయవాలకు ఉపయోగిస్తుంటారు. కొందరు తలకు కూడా వారానికి ఒకసారి అయినా నూనె పెట్టరు. కానీ కొందరు ప్రతి రోజు పెడుతుంటారు. ఇదెలా ఉంటే శరీరంలోని నాలుగు భాగాలకు మాత్రం కచ్చితంగా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు అంటున్నారు నిపుణులు.తలకు కచ్చితంగా నూనె రాయాలట. ఇలా రాయడం వల్ల మెదడు చల్లబడి మనసు ప్రశాంతంగా ఉంటుందట. ఇక మరొకరకంగా చూస్తే శరీరానికి కూడా నూనెను రాయాలి అంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల సంతోషకరమైన హార్మోన్లు విడుదల అవుతాయట. పడుకునేటప్పుడు మోకాళ్ళకు నూనె రాయాలి అంటారు నిపుణులు. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చట. చేతులకు కూడా క్రమం తప్పకుండా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల చేతులు పొడిబారకుండా ఉంటాయట. గోళ్ల మీద కూడా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల తేమగా ఉంటూ గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయట. ఇక చాలా మంది తలకు నూనెను మాత్రం క్రమం తప్పకుండా రాసుకుంటారు. కొందరు తలస్నానం చేసేకంటే ముందు రోజు నూనె పెట్టుకుంటారు. కానీ మొత్తం మీద నూనె రాసుకోవడం మాత్రం అలవాటు. గోళ్లకు, తలకు, చేతులకు, మోకాళ్లకు నూనె మాత్రం రాస్తూనే ఉండాలి అంటున్నారు నిపుణులు.



# పెళ్లి చేసుకోను.. కానీ పిల్లలను కనాలని ఉంది

మనగళం సినీరంగంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. నటిగా ప్రశంసలు అందుకున్న ఈ హీరోయిన్ ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. తెలుగు, హిందీ భాషలలో ఎక్కువగా స్పెషల్ పాటలతో పాపులర్ అయ్యింది. అయితే తాజాగా ఈ బ్యూటీ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. భారతీయ సినిమా పరిశ్రమలో నటీనటులుగా గురింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుంటారు. కానీ సినీప్రయాణం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. సినీరంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవడం అంత సులభం కాదు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మాత్రం ఎక్కువగా స్పెషల్ పాటలతోనే ఫేమస్ అయ్యింది. ఈ నటి మెగా బడ్జెట్ పాన్ ఇండియా చిత్రంలో స్పెషల్ సాంగ్ తో రచ్చ చేసింది. ఇది మాత్రమే కాదు ఆమె అనేక వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. కానీ ఆమె 'బిగ్ బాస్'లో కనిపించిన తర్వాతే మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం ఈ నటి వయస్సు కేవలం 27 సంవత్సరాలు. అంతేకాదు కొన్నాళ్లుగా ఆమె పేరు యువ క్రికెటర్‌తో ముడిపడి ఉంది. దుబాయ్‌లో జన్మించిన ఈ నటి 2023 తెలుగు సినిమా 'రావణాసుర'లో ప్రత్యేక పాటలో కనిపించింది. ఇందులో మాస్ మహరాజా రవితేజ ప్రధాన పాత్రలో నటించారు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. ఆమె పేరు ఈడెన్ రోజ్. దుబాయ్‌లో 20 ఆగస్టు 1998న జన్మించారు. ఆమె తల్లి కర్ణాటకకు చెందిన స్త్రీ. ఈడెన్ 20 సంవత్సరాల వయసులో 'గండి బాత్' అనే వెబ్ సిరీస్‌లో నటించింది. ఆ తర్వాత ఆమె గుడ్ గర్ల్-బ్రైడ్ నైట్‌లో కూడా కనిపించింది. పెద్ద డైరెక్టర్ అని నమ్మితే నడిరోడ్డులో అడుక్కునేలా చేశాడు.. హీరో యాక్షన్ లేదు.. విలన్స్ లేరు.. అయినా ఓటీటీలో సంచలనం.. ఈడెన్ రోజ్ తనను తాను భారతదేశపు కిమ్ కర్దాషియాన్ గా భావిస్తుంది. రావణాసుర' ఫ్లాప్ తర్వాత ఈడెన్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. గతేడాది 'బిగ్ బాస్ 18'లో వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. అయితే తాను క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్‌ను పిచ్చిగా ప్రేమిస్తున్నానని.. అతడిని మనసులో తన భర్తగా అంగీకరించానని.. అతడితో ఇద్దరు పిల్లలను కూడా ఊహించుకున్నానని తెలిపింది. ఈడెన్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. అలాగే తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని.. కానీ పిల్లలను మాత్రం కనాలని ఉందని.. అందుకే తను ఎగ్ ఫ్రీజ్ పద్ధతి ఫాలో కావాలనుకుంటున్నట్లు తెలిపింది. దీంతో ఇప్పుడు ఈడెన్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చనీయాశంగా మారాయి.

# మహిళలపై నాకున్న గౌరవం అది



మనగళం :బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని బ్లాగ్, ట్విట్టర్ ద్వారా అభిమానులకు తెలిజయేస్తుంటారు. తరచూ అభిషేక్‌ను ప్రశంసిస్తుంటారు. అతని నటనా ప్రతిభ గురించి షేర్ చేస్తుంటారు. అయితే ఈ విషయంలో మచ్చన్ పలు విమర్శలు ఎదుర్కొంటున్నారు. కుమారుడిని ప్రశంసించినట్లు జయాబచ్చన్, ఐశ్వర్యారాయ్‌ల ఎందుకు ప్రశంసించట్లేదని ఆయన్ను ట్రోల్ చేస్తున్నారు. తాజాగా ఇదే ప్రశ్నను ఓ అభిమాని అడగ్గా.. బిగ్‌బీ దానికి బదులిచ్చారు. “అవును నేను అభిషేక్‌ను ఎప్పుడూ ప్రశంసిస్తూనే ఉంటాను. అలాగే నా భార్య జయాబచ్చన్, కోడలు ఐశ్వర్యను కూడా ప్రశంసిస్తాను. కాకపోతే వారిని మనసులోనే మెచ్చుకుంటుంటాను. అది నాకు మహిళలపై ఉన్న గౌరవం” అని రిప్లై పెట్టారు. అభిషేక్‌కు అందరిపైనా ప్రేమ, గౌరవం ఎక్కువని బిగ్‌బీ అన్నారు. ఇక మరో యూజర్ అమితాబ్‌ను జల్సా వద్ద కలవడానికి వచ్చే అభిమానులను అవమానించడానికి ప్రయత్నించగా ఆయన దానికి గట్టిగా సమాధానమిచ్చారు. వారంతా నిరుద్యోగులు, అందుకే జల్సా వద్దకు వచ్చి ఎదురుచూస్తుంటారని ఆ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అలాంటప్పుడు మీరు వారికి ఉద్యోగం ఇవ్వండి. అయినా వారు నా ప్రేమలో గొప్ప ఉన్నతోద్యుగులే' అని స్పందించారు. తాజాగా అభిషేక్ నటించిన చిత్రం 'హౌస్‌ఫుల్ 5'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ స్పందనను సొంతం చేసుకుంది. దీనిలో అభిషేక్ నటనను ప్రశంసిస్తూ అమితాబ్ పోస్ట్ పెట్టారు. దీంతోనే కొందరు నెటిజన్లు బచ్చన్‌ను ట్రోల్ చేశారు.






# కన్నప్ప పౌరాణికం కాదు..

మనగళం : మన చరిత్ర “కన్నప్ప' గురించి ఎంతో రీసెర్చ్ చేశాను. కన్నప్ప కథతో ఇంత వరకు వచ్చిన సినిమాలన్నీ చూశాను. అన్నింటినీ గమనించాను. అప్పుడు నాకర్థమైన విషయం ఏంటంటే.. కన్నప్ప కథ మైథాలజీ కాదు. ఇది మన హిస్టరీ.' అని దర్శకుడు ముఖేష్‌కుమార్ సింగ్ అన్నారు. ఆయన దర్శకత్వంలో మంచు విష్ణు కథానాయకుడిగా రూపొందిన భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప' ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా ముఖేష్‌కుమార్‌సింగ్ విలేకరులతో ముచ్చటించారు. ' సూపర్‌స్టార్లయిన మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్‌లతో పనిచేయడం మరిపోలేని అనుభవం. ఇక విష్ణు కన్నప్ప పాత్రకు వందశాతం న్యాయం చేశారు' అని తెలిపారు ముఖేష్‌కుమార్ సింగ్. రెండో శతాబ్దపు వాతావరణం తెరపైకి తేవడానికి ఆర్ట్ డైరెక్టర్‌తో కలిసి ఎంతో రీసెర్చ్ చేశామని, ఎన్నో మ్యూజియంలను సందర్శించామని, వెపన్స్, కాస్ట్యూమ్స్ మీద పరిశోధనలు జరిపామని, పొల్యూషన్ లేని నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేందుకే సినిమాను న్యూజిలాండ్‌లో తీశామని ఆయన అన్నారు. ఇందులో ప్రాధాన్యత లేని పాత్ర ఉండదని, ముఖ్యంగా ప్రభాస్‌పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని, రీసెంట్‌గా శ్రీకాళహస్తి దేవాలయ అర్చకులకు ఈ సినిమాను చూపించామని, వారు మెచ్చుకోవడమే కాక, సెకండ్ పార్ట్ ఎప్పుడు వస్తుంది? అనడిగారని ముఖేష్‌కుమార్ చెప్పారు.



## బుమ్రా అంశంలో ప్లాన్ మార్చేది లేదు : గౌతం గంభీర్



మనగళం లీడ్స్: ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇండియా ఓడిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ప్రధాన బౌలర్ బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఇంగ్లండ్‌తో ఆడే అయిదు టెస్టుల సిరీస్‌లో కేవలం మొదటి మూడు టెస్టులకు మాత్రమే బుమ్రాను ఎంపిక చేశారు. ప్రస్తుతం తొలి టెస్టు ఓడిన నేపథ్యంలో.. ఆ ప్లాన్‌ను ఎటువంటి మార్పు చేసేది లేదని ప్రధాన కోచ్ గౌతం గంభీర్ తెలిపారు. వాస్తవానికి హెడ్డింగ్‌లీ పిచ్‌పై బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ ఇంగ్లీష్ బ్యాటర్ల వికెట్లను తీయడంలో భారత్ విఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో 371 రన్స్ టార్గెట్‌ను ఇంగ్లండ్ చాలా సులువుగా ఛేజ్ చేసింది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ వల్ల బుమ్రాపై అధిక వత్తిడి పెంచలేమని గంభీర్ తెలిపాడు. తొలి మూడు టెస్టులకే అతన్ని ఎంపిక చేసినా.. మొదటి టెస్టు ఓటమితో.. ఇంకా నాలుగు మ్యాచ్‌లే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అంశంలో నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం లేదని గంభీర్ తెలిపారు. తమ ప్రణాళికల్లో ఎటువంటి మార్పు లేదని, అతనిపై వర్క్‌లోడ్ ఉందని, ఈ సిరీస్‌కు రాకముందే ఆ అంశంపై క్లారిటీ ఉందన్నారు. బర్మింగ్‌హామ్‌లో జూలై రెండో తేదీ నుంచి రెండో టెస్టు ప్రారంభంకానున్నది. అయితే ఏ రెండు టెస్టుల్లో బుమ్రా ఆడుతాడో ఇంకా స్పష్టంగా తెలియదు. తమ వద్ద అద్భుతమైన బౌటింగ్ బృందం ఉందని, దాంట్లో తనకు నమ్మకం ఉందని, నమ్మకంతోనే జట్టును ఎంపిక చేస్తామని, ఆశతో కాదన్నారు. లీడ్స్ టెస్టులో అయిదో రోజు ఓ దశలో గెలిచే స్థితిలో ఉన్నామని, మన బౌలర్లు రాణిస్తారని గంభీర్ పేర్కొన్నారు.

## వింబుల్డన్‌లో ముగిసిన భారత్ పోరు



మనగళం : వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి భారత యువ ప్లేయర్ సుమిత్ నాగల్ నిష్క్రమించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో నాగల్ 2-6, 6-4, 6-2తో గులియో జెపెరి(ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి భారత యువ ప్లేయర్ సుమిత్ నాగల్ నిష్క్రమించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో నాగల్ 2-6, 6-4, 6-2తో గులియో జెపెరి(ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. తన(294) కంటే ఎక్కువ ర్యాంక్‌లో ఉన్న గులియో(353)కు నాగల్ దీటైన పోటీనివ్వలేకపోయాడు. 2-6తో తొలి సెట్‌ను చేజార్చుకున్న నాగల్..రెండో సెట్‌లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో వరుస గేముల్‌ను కోల్పోయిన ఈ యువ ప్లేయర్ సెట్‌తో పాటు మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. దీంతో సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసినట్లయ్యింది. మరోవైపు డబుల్స్‌లో రోహన్ బోపన్న, యూకీ బాంబ్రీ, శ్రీరామ్ బాలాజీ.. భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు.

# గోల్డెన్ స్పైక్ విజేత చోప్రా



మనగళం :ఓస్ట్రావా (చెక్ రిపబ్లిక్): డైమండ్ లీగ్ నెగ్గిన జోరుమీదున్న వరల్డ్ చాంపియన్ నీరజ్ చోప్రా వరుసగా రెండో టైటిల్‌ను సొంతం చేసుకొన్నాడు. మంగళవారం జరిగిన ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌లో జావెలిన్‌ను మూడో త్రోలో 85.29 మీటర్ల దూరం విసిరిన నీరజ్ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ టైటిల్ నెగ్గడం చోప్రాకిదే తొలిసారి. మొత్తం 9 మంది టాప్ అథ్లెట్లు పోటీపడ్డ ఈ మెగా ఈవెంట్‌లో దక్షిణాఫ్రికా త్రోయర్ డౌ స్మిత్ (84.12 మీ.) రెండో స్థానంలో, గ్రెనడాకు చెందిన అండర్సన్ పీటర్స్ (83.63 మీ.) మూడో స్థానంలో నిలిచారు.

## బ్యాడ్మింటన్ హబ్‌గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్‌బాబు



మనగళం హైదరాబాద్ బ్యాడ్మింటన్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ బ్రాండ్ మెరువాలనే ఉద్దేశంతో నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చామని ఆయన అన్నారు. హైదరాబాద్ బ్యాడ్మింటన్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ బ్రాండ్ మెరువాలనే ఉద్దేశంతో నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చామని ఆయన అన్నారు. మంగళవారం నిజాంపేట సమతానగర్‌లో ఎస్ఎల్‌వీ ప్రొ బ్యాడ్మింటన్ స్టేడియాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒకప్పుడు క్రికెట్‌ను మాత్రమే క్రీడగా భావించేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పువచ్చింది. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారింది. హైదరాబాద్ అంటే బిర్యానీ గుర్తుకు వచ్చేది. ఇప్పుడు బిర్యానీతో పాటు బ్యాడ్మింటన్ చేరిపోయింది. గోపీచంద్, సింధు, సైనా, సాత్విక్‌సాయిరాజ్ లాంటి ప్లేయర్లు హైదరాబాద్ నుంచే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుంటూ చాలా మంది చిన్నారులు బ్యాడ్మింటన్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న పట్టుదలతో ముందుకెళుతున్నారు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.

## ఒలింపిక్ స్వర్ణానికి రూ 6 కోట్లు
## రాష్ట్ర విజేతలకిచ్చే ప్రోత్సాహకాలు భారీగా పెంపు



మనగళం :తెలంగాణ ప్రభుత్వ కొత్త క్రీడా పాలసీలో నగదు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. గతంలో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిస్తే ఇచ్చే రూ 2 కోట్లను తాజా పాలసీలో రూ 6 కోట్లకు... తెలంగాణ ప్రభుత్వ కొత్త క్రీడా పాలసీలో నగదు ప్రోత్సాహకాలను భారీగా పెంచారు. గతంలో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిస్తే ఇచ్చే రూ.2 కోట్లను తాజా పాలసీలో రూ.6 కోట్లకు, ఆసియా క్రీడల్లో పసిడి పతకం గెలిస్తే ఇచ్చే రూ.30 లక్షలను రూ.3 కోట్లకు గణనీయంగా పెంచారు. ఇకపై ఒలింపిక్స్‌లో రజతానికి రూ.4 కోట్లు, కాంస్యానికి రూ.2 కోట్లు, ఆసియా క్రీడల్లో రజతానికి రూ. కోటిన్నర, కాంస్యానికి రూ.75 లక్షలు ఇవ్వనున్నారు. కామన్వెల్త్ క్రీడలకు గతంలో స్వర్ణానికి రూ.25 లక్షలు ఉండగా, తాజాగా రూ. కోటిన్నరకు పెంచారు. రజతానికి రూ.75 లక్షలు, కాంస్యానికి రూ.50 లక్షలు అందిస్తారు. సాధారణ క్రీడాకారులతో సమానంగా ఎలాంటి వ్యత్యాసం లేకుండా పారా అథ్లెట్లకు కూడా ఇవే నగదు బహుమతులను అందించనున్నామని శాట్ చైర్మన్ శివసేనారెడ్డి చెప్పారు. అంతర్జాతీయ పోటీల్లో నిలకడగా రాణిస్తున్న క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఆర్థిక, శిక్షణ పరంగా సహాయం అందించేందుకు కాంపిటేటివ్ అండ్ హైపెర్ఫామెన్స్ స్పోర్ట్స్ బోర్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# అమ్మాయిల రికార్డు విజయం



మనగళం భారత్ 13-0 మంగోలియా ప్రతిష్టాత్మక మహిళల ఏఎఫ్‌సీ ఏషియన్ కప్‌లో భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. మంగళవారం 700వ వార్షికోత్సవం జరుపుకున్న చారిత్రక చియాంగ్ మాయి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 13-0 తేడాతో ఆతిథ్య మంగోలియాపై రికార్డు విజయం సాధించింది. ప్రతిష్టాత్మక మహిళల ఏఎఫ్‌సీ ఏషియన్ కప్‌లో భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. మంగళవారం 700వ వార్షికోత్సవం జరుపుకున్న చారిత్రక చియాంగ్ మాయి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 13-0 తేడాతో ఆతిథ్య మంగోలియాపై రికార్డు విజయం సాధించింది. ఆది నుంచే తమదైన జోరు కనబరిచిన భారత అమ్మాయిలు.. మంగోలియాను చిత్తుగా ఓడించారు. మ్యాచ్ మొదలైనప్పటి నుంచి బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకున్న టీమ్‌ఇండియా.. మంగోలియా డిఫెన్స్‌ను కకావికలు చేసింది. యువ ట్కస్టైకర్ ప్యారీ ఐదు గోల్స్‌తో భారత భారీ విజయంలో కీలకమైంది. తెలంగాణకు చెందిన గుగులోతు సౌమ్య రెండు గోల్స్ చేయడంతో పాటు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ప్రియదర్శిని మరో రెండు గోల్స్ చేయగా, సంగీత, రింపా హల్దార్, మాళవిక, గ్రేస్ దాంగ్మయి ఒక్కో గోల్ చేశారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌లో ఈనెల 29న తిమోర్ లెస్టెతో తలపడుతుంది.

# తేలిపోయిన భారత బౌలర్లు




మనగళం తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్ లీడ్స్: తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్‌తో లాగేసుకుంది. 371 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన స్టోక్స్ సేన 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే ఐదు టెస్టుల సిరీసలో 1-0తో ముందంజ వేసింది. ఓపెనర్ డకెట్ (170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్‌తో 149) శతకానికి క్రాలే (65), రూట్ (53 నాటౌట్) అర్ధసెంచరీలు తోడు కావడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 82 ఓవర్లలో 373/5 స్కోరుతో నెగ్గింది. జేమీ స్మిత్ (44 నాటౌట్), స్టోక్స్ (33) సహకారం అందించారు. శార్దూల్, ప్రసిద్ధ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. మంగళవారం ఒక్క రోజే ఆతిథ్య జట్టు తమకు కావాల్సిన 350 పరుగులను రాబట్టడం విశేషం. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471, రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది. చెమటోడ్చారు..: 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో 371 పరుగుల ఛేదన ఆరంభించిన ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలే భారత బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. తొలి గంట కాస్తఆచితూచి ఆడినా ఆ తర్వాత చెలరేగారు. ముఖ్యంగా డకెట్ దూకుడుగా కనిపించాడు. పేసర్ బుమ్రా మినహా సిరాజ్, ప్రసిద్ధ్, శార్దూల్ లయను అందుకోలేకపోయారు. అటు ఓపెనర్లు బుమ్రాను జాగ్రత్తగా ఆడేస్తూ మిగతా పేసర్ల ఓవర్లలో బౌండరీలతో స్కోరును పెంచారు. దీంతో తొలి సెషన్‌లో వికెట్ కోల్పోకుండా 96 పరుగులు సాధించింది. డకెట్ శతకం: లంచ్ బ్రేక్ తర్వాత ఇంగ్లండ్ స్కోరులో మరింత వేగం పెరిగింది. అటు భారత్ సైతం నాలుగు వికెట్లు తీయగలిగింది. డకెట్ చకచకా ఫోర్లు బాదేస్తూ సెంచరీ వైపు సాగాడు. అయితే తను 97 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ వదిలేశాడు. ఈ టెస్టులో అతడు క్యాచ్‌లు వదిలేయం ఇది నాలుగోసారి. ఆ వెంటనే ఫోర్‌తో డకెట్ కెరీర్‌లో ఆరో శతకం పూర్తి చేశాడు. ఇక 41వ ఓవర్ సమయంలో వర్షం వల్ల 20 నిమిషాలపాటు అంతరాయం కలిగింది. ఆ తర్వాత భారత్ ఎదురుచూపులు ఫలించాయి. దాదాపు మూడు సెషన్ల పాటు విసిగించిన ఓపెనింగ్ జోడీని పేసర్ ప్రసిద్ధ్ విడదీశాడు. చక్కటి అవుట్ స్వింగర్‌తో క్రాలేను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ప్రసిద్ధ్ తన తర్వాతి ఓవర్‌లోనే పోప్ (8)ను బౌల్డ్ చేసి రిలీఫనిచ్చాడు. అటు డకెట్ మాత్రం ఎదురుదాడి సాగిస్తూ ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లు, జడేజా ఓవర్‌లో సిక్సర్‌తో ధాటిని చూపాడు. కానీ 55వ ఓవర్‌లో డకెట్, బ్రూక్ (0)లను వరుస బంతుల్లో వెనక్కి పంపిన శార్దూల్ గట్టి ఝలక్ ఇచ్చాడు. 59వ ఓవర్‌లో వర్షం రెండోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు టీ బ్రేక్‌ను ప్రకటించారు. అప్పటికి ఇంగ్లండ్ విజయానికి 102 పరుగుల దూరంలో ఉంది. ధనాధన్ ఆటతో: ఆసక్తికరంగా ఆరంభమైన చివరి సెషన్‌లో రూట్-స్టోక్స్ జోడీ అడపాదడపా బౌండరీలతో లక్ష్యం వైపు సాగింది. అటు ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్న స్టోక్స్ ఐదో వికెట్‌కు 49 పరుగులు జోడించి జడేజాకు చిక్కాడు. ఇక ఆ తర్వాత రూట్‌కు జత కలిసిన జేమీ స్మిత్ ధనాధన్ ఆటతీరుతో విజయాన్ని ఖాయం చేశాడు. కొత్త బంతిని తీసుకున్నాక మరింత చెలరేగిన తను 82వ ఓవర్‌లో 4,6,6తో 18 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 471బీ, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 465 , భారత్ రెండో ఇన్నింగ్స్: 364 ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలే (సి) రాహుల్ (బి) ప్రసిద్ధ్ 65బీ డకెట్ (సి సబ్) నితీశ్ (బి) శార్దూల్ 149బీ పోప్ (బి) ప్రసిద్ధ్ 8బీ రూట్ (నాటౌట్) 53బీ బ్రూక్ (సి) పంత్ (బి) శార్దూల్ 0బీ స్టోక్స్ (సి) గిల్ (బి) జడేజా 33బీ స్మిత్ (నాటౌట్) 44బీ ఎక్స్‌ట్రాలు: 21బీ మొత్తం: 82 ఓవర్లలో 373/5. వికెట్ల పతనం: 1-188, 2-206, 3-253, 4-253, 5-302. బౌలింగ్: బుమ్రా 19-3-57-0బీ సిరాజ్ 14-1-51-0బీ జడేజా 24-1-104-1బీ ప్రసిద్ధ్ 15-0-92-2బీ శార్దూల్ 10-0-51-2 టీమిండియాను వదలని డకెట్.. జిడ్డులా తగులుకున్నాడు! ఒక ఇంగ్లండ్ బ్యాటర్ భారత జట్టును జిడ్డులా తగులుకున్నాడు. టీమిండియాతో మ్యాచ్ అంటే చెలరేగే ఈ ఇంగ్లీష్ ఓపెనర్.. లీడ్స్ టెస్ట్‌లోనూ నిలకడగా రాణిస్తూ మనకు విజయాన్ని దూరం చేసే పనిలో పడ్డాడు. ఇంగ్లండ్‌తో ఢీ అంటే ఢీ అంటూ తలపడిన టీమిండియా.. ఐదో రోజు మాత్రం తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. ప్రత్యర్థి బ్యాటర్లను ఔట్ చేయడంలో విఫలమవుతోంది. ముఖ్యంగా ఓ బ్యాటర్ మన బౌలర్లతో ఆటాడుకుంటున్నాడు. బౌండరీల మీద బౌండరీలు కొడుతూ మెన్ ఇన్ బ్లూను భయాందోళనలకు గురిచేస్తున్నాడు. అతడే ఇంగ్లీష్ ఓపెనర్ బెన్ డకెట్. భారత్ నుంచి మ్యాచ్‌ను దూరం చేస్తున్నాడీ ఆతిథ్య జట్టు బ్యాటర్. దూకుడు మంత్రంతో.. తొలి టెస్ట్ ఆఖరి రోజు ఆరంభం నుంచి దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నాడు బెన్ డకెట్. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో డిఫెన్స్‌కు వెళ్లినా.. ఇతర బౌలర్లను మాత్రం శిక్షించాడీ ఓపెనర్. వరుస ఫోర్లతో భయపెట్టాడు. శతకం బాదిన డకెట్.. ఇప్పుడు 126 బంతుల్లో 105 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇందులో 14 బౌండరీలు ఉన్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులతో సత్తా చాటిన ఓపెనర్.. ఇప్పుడు సెంచరీతో చెలరేగాడు. మరో ఓపెనర్ జాక్ క్రాలే (121 బంతుల్లో 59 నాటౌట్)తో కలసి స్కోరు బోర్డును అతడు పరుగులు పెట్టిస్తున్నాడు. ప్రస్తుతం వికెట్లేమీ కోల్పోకుండా 181 పరుగులతో ఉంది ఇంగ్లండ్. డకెట్-క్రాలే జోరు చూస్తుంటే ఇద్దరే కథ ముగించేలా కనిపిస్తున్నారు. వాళ్లను గానీ ఔట్ చేయకపోతే భారత్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. డకెట్ ఇలా తగులుకున్నాడేంటి అంటూ టీమిండియా ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా అతడ్ని ఔట్ చేయాలని కోరుతున్నారు. మ్యాచ్ పోయినా డకెట్‌ను వదలొద్దని చెబుతున్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310